


రాజు
పర్యటన
న్యూక్లియర్ పవర్ ప్లాంటు పర్యటన కథ
TN 28 AP 1234
Part - 2

ఇప్పటి వరకు కథ; గ్రామసర్పంచిగారి మనుమడు శేఖర్. అతడు ఒక చదువు కున్నయు వకుడు. ప్రస్తుతం సిటీలో నివసిస్తున్నాడు: కొంత మంది గ్రామస్తులతో కల్సి న్యూక్లియర్ పవర్ గురించి చర్చినూ న్యూక్లియర్ సైన్స్‌కి సంబంధించిన అపోహలని దూరంచేస్తు దీని వల్ల మానవులకు అందే వివిధ లాభాలని వివరిస్తున్నాడు. అతని స్పష్టమైన మరియు సులువైన వివరణ గ్రామస్తులకు చక్కగా అర్ధమవుతోంది, న్యూక్లియర్ పవర్ తమ జీవితంలో మంచి మార్పులు తీసుకువస్తుందని వారంతా గట్టిగా నమ్మారు. ఇప్పుడు గ్రామస్తులకు న్యూక్లియర్ పవర్ గురించి మరిన్ని వివరాలు తెలుసుకోవాలని కుతూహలం కలిగింది. వెంటనే, వారంతా పవర్‌ప్లాంటు గురించి తెలిసిన వారితో కలిసి న్యూక్లియర్ పవర్ ప్లాంట్ పర్యటించాలని నిర్ణయించుకున్నారు.

కనుక, ఇప్పుడు వారితో కలిసి ఈ ఆసక్తికరమైన న్యూక్లియర్ పవర్ ప్లాంట్ పర్యటన చేద్దాం... రాజు మరియు గ్రామస్తులు ఎలా ఈ పర్యటనని ఆనందించారో చూద్దాం....




గతంలో కలిసినప్పుడు అనుక్కున్నట్లుగా గ్రామస్తులు సర్పంచ్‌ని కలిసారు.. మరియు
సర్పంచ్ (ఫోన్‌లో శేఖర్‌తో) హలో, శేఖర్ !
నమస్కారం, తాతగారు!
హలో శేఖర్! న్యూక్లియర్ పవర్ ప్లాంట్ పర్యటన కొరకు రాజు అంకుల్‌ని, వసంత ఆంటీ ఇంకా ఇతర గ్రామస్తులు అందరూ సిద్ధంగా ఉన్నారు. మరి నువ్వూ సిద్ధమేనా?
తప్పకుండా తాతగారూ. నేను సంబంధిత అధికారులతో మన విజిట్ గురించి మాట్లాడతాను .. ఇంకా ఏ విషయం మీతో చెప్తాను..
(కొంత సమయం తర్వాత) హలో తాతగారూ! హలో ! ఓ శేఖర్...వాళ్లతో మాట్లాడావా?


అవును, తాతగారూ, నేను వారితో మాట్లాడాను, వాళ్ళు కూడా దీనికి అంగీకరించారు.. నేను గ్రామానికి 2 రోజుల్లో వస్తాను.. అప్పుడు కలుస్తాను.. రాజు అంకుల్‌ని, పార్వతీ ఆంటీని ఇంకా ఇతర గ్రామస్తులని సిద్ధంగా ఉండమని చెప్పండి ... నేను 2 రోజుల్లో రాజస్థాన్ ఆటోమిక్ పవర్ ప్లాంట్ పర్యటనకు అవసరమైన అన్ని సన్నాహాలతో వస్తాను ... మరి, 2 రోజుల్లో కలుస్తాను... ఉంటాను తాతగారు.
మంచిది నాయనా
సరే, రాజూ! మనమందరం 2 రోజుల తర్వాత పర్యటనకు వెళ్లవచ్చును. అందరి ముఖాలలో ఆనందం వెల్లివిరిసింది.
సరే సర్పంచ్‌గారు, ఇప్పుడు మేం బయలుదేరుదాం మరియు మనం రెండు రోజుల తర్వాత ఉదయం 8 గంటలకు మళ్ళీ కలుద్దాం... సెలవు
ఆ, అందరూ వచ్చేసారా?
2 రోజుల తర్వాత... గ్రామస్తులందరూ సర్పంచ్ ఇంటి వద్ద
3


నమస్కారం సర్పంచ్‌గారు
నమస్కారం ! మీ కోసమే నేను ఎదురుచూస్తున్నాను
అది సరే, సర్పంచ్‌గారు, శేఖరు ఎక్కడ?.. అతనింకా రాలేదేం?
సర్పంచ్‌గారూ, ఈరోజు నేను కూడా అతణ్ణి చూడలేదు.
అతను మనల్ని ఆటపట్టించట్లేదు కదా!
నాకు అతను బాగా తెలుసు. చిన్నప్పుడూ చాలా అల్లరి చేసేవాడు.. (ఒకళ్ళని ఒకరు చూసుకుంటూ అందరూ కబుర్లు చెప్పుకుంటుంటారు)


(నవ్వు ముఖాలతో) కాదు కాదు.. అలాంటిది ఏమీ ఉండదు.. దయచేసి, కొంచెం ఓపిక పట్టండి.. అతను వస్తూనే ఉంటాడు.. ఓ..అదిగో వస్తున్నాడు
అదే సమయాన, శేఖర్ పెద్ద బస్సు నుండి దిగి గుంపుని దాటి ముందుకు వస్తున్నాడు..
నమస్కారం, తాతగారూ!
మిమ్మల్నందరినీ చూసి సంతోషంగా ఉంది.. ఇంకా అందరూ సమయానికి వచ్చేసారు కూడా.
అందరికీ నమస్కారం. మీరందరూ చక్కగా తయారై ఉన్నారు. అవును, రాజు అంకుల్, ఈరోజు మీరు చాలా సంతోషంగా ఉన్నారు.
అవును శేఖర్, మేమంతా ఈ న్యూక్లియర్ పవర్ ప్లాంట్ పర్యటన గురించి ఎంతో ఉత్సాహంగా ఉన్నాము.. ఇది ఎంత పెద్దదో అని అనుకుంటున్నాం..
అవును, శేఖర్, మేమంతా ఉత్సాహంగా ఉన్నాము


అయితే, బయలుదేర్దామా.  ఇంకా దేనికని ఆగడం? ఈ బస్సు మనకోసం ప్రత్యేకంగా వేయబడింది. అందరూ వెళ్ళి బస్సులో కూర్చోండి, వెనకే మేమంతా వస్తాం
అందరూ బస్సు వైపు నడుస్తారు
కొంత సమయం తర్వాత బస్ స్టార్ట్ అవుతుంది
ఎలా ఉంది రాజు అంకుల్! మీకుబాగా నచ్చినట్టుంది.
అవును.. మా అందరికీ నచ్చింది, నిజానికి, బస్సు కోసమే మేమంతా ఎదురుచూస్తుండిపోయాం.
సరే, అడగండి.
న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌తో నీకేమిటి సంబంధం అని తెలుసుకుందామని?.. ఇలాంటి వివరాలని ఎలా తెలుసుకోగలిగావు? ఎలా చేసావు?


(శేఖర్ నవ్వుతూ..) నాకు తెలుసు మీరు ఈ ప్రశ్న అడుగుతారని.. నేను ఇంజనీరింగ్ చదివే రోజుల్లో మమ్మల్ని 2 నెలల పాటు ట్రైనింగ్‌కి అక్కడికే పంపారు.. 2 నెలల ట్రైనింగ్ సమయంలో ఉండగా, అన్ని ఆపరేషన్లని అతి దగ్గరగా గమనించాను. అందువల్లే నేను న్యూక్లియర్ పవర్ గురించి ఇంత వివరంగా చెప్పగలుగుతున్నాను.. మీకు
అర్థమయింది నాయనా, నువ్వు కూడా చాలా ఉత్సాహంగా ఉన్నావు
(న్యూక్లియర్ పవర్ ప్లాంట్ యొక్క గేటు వద్దకు బస్ చేరుకుంది)
ఓ, వచ్చేసాం, అంకుల్ ... మనం చేరుకున్నాం.. ఇక్కడె బస్ దిగి ఓ పక్కన నించుని ఉండండి. ఈలోగా, నేను వెళ్ళి సెక్యూరిటీ వాళ్ళతో మాట్లాడి వస్తాను.
రాజస్థాన్ ఆటోమిక్ పవర్ స్టేషన్ 5-6
అలాగే, శేఖర్, నువ్వెలా చెప్తే అలాగే
రాజస్థాన్ ఆటోమిక్ పవర్ స్టేషన్ 5-6
గ్రామస్తులందరూ కిందికిదిగే ఓ పక్కన నిలుచున్నారు.. మరియు గేటు వద్ద సెక్యూరిటీ స్థాయిని చూసి ఆశ్చర్యపోతున్నారు.
రాజస్థాన్ ఆటోమిక్ పవర్ స్టేషన్ 5-6
శేఖర్ గేటు వద్ద ఉన్న సెక్యూరిటీ గదిలోకి వెళ్ళాడు
ఈలోగా, రాజు మరియు ఇతర వ్యక్తులు గేటు లోపలికి తొంగి చూస్తున్నారు
ఎవరి వద్దనైనా మొబైల్, కెమెరా లేదా ఇతర ఎలక్ట్రానిక్స్ పరికరాలున్నాయా? వాటికి ఇక్కడ అందజేయాలి. న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలో వాటిని తీసుకెళ్ళడానికి అనుమతి లేదు. అందరి విడి విడిగా గేట్ పాసులని తీసుకోవాలి.. (అందరూ తమ వస్తువులని
దయచేసి, ఒకరి తర్వాత ఒకరిగా వచ్చి మీ ఐడి కార్డులని తయారుచేయించుకోండి


ఈలోగా, శేఖర్ గేటు వద్దకు ఇద్దారు అధికారులతో కలిసి వచ్చాడు
థాంక్యూ వెరీమచ్ సర్.
శేఖర్‌గారూ, అందరికీ గేట్ పాసులు సిద్ధంగా ఉన్నాయి, అందరూ మళ్ళీ బస్‌లో కూర్చుంటే న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌లోకి ప్రవేశించగలం. లోపల మరో సెక్యూరిటీ చెక్ ఉంది, అక్కడ అందరి బ్యాగులు స్కాన్ చేయబడతాయి తర్వాతే లోనికి
రాజస్థాన్ ఆటోమిక్ పవర్ స్టేషన్ 5–6
అంకుల్, ఈయన శ్రీ.అమిత్ కుమార్, ఈ పర్యటనలో ఈయన మన గైడ్
శేఖర్ గ్రామస్తులందరినీ ఎక్జిక్యూటివ్‌కి పరిచయం చేసాడు.
అందరూ మళ్ళీ బస్ ఎక్కారు మెయిన్ గేటు నుండి బస్ ముందుకు కదిలింది
హలో, ఎవ్రీబడీ, రాజస్థాన్ న్యూక్లియర్ పవర్
TN 28 AP1234


హలో, ఎవ్రీబడీ, మనం లోపలికి వెళుతున్న ఈ ప్రాంతాన్ని పరిరక్షితప్రాంతం అంటారు.  ముందుగా అనుమతి లేనిదే లోనికి ప్రవేశించలేరు.
దీన్ని దేనికి వాడతారు?
నిజానికి ఇది సుమారు ఒక మైలు వ్యాసార్థం గల వృత్తాకారపు ప్రాంతము. ఇక్కడ మేము పచ్చదనాన్ని మరియు దట్టమైన అడవిని చక్కగా పెంచుతున్నాము.  నిజానికి, ఎన్నో రకాల పక్షులకు మరియు సీతాకోక చిలుకలకు ఇది నివాస స్థలం.  ఇక్కడి వాతావరణం స్వచ్ఛమైనది మరియు సహజమైనది.
వావ్, ఇక్కడ మరింత పచ్చగా ఉంది ఇంకా చుట్టూ పరిసరాలు చాల శుభ్రంగా ఉన్నాయి... మనం ఇక్కడ ఆగి పక్షులని, సీతాకోక చిలుకలని చూడచ్చా?
తప్పకుండా, డ్రైవర్ ఎడమ వైపున బస్‌ని ఆపండి
బస్ ఆగుతుంది అందరూ క్రిందికి దిగి చుట్టూ పరిసరాలని చూస్తూంటారు
9





వావ్, ఎంత అందమైన దృశ్యాలు


చాలా అందంగా ఉంది, నిజానికి, ఈ పక్షులన్నింటినీ చూడండి



ఓ, ఆ నెమలి
ఎంత అందంగా ఉంది.
ఇవన్నీ చూస్తుంటే ఎంత
ఆహ్లాదంగా ఉందో



ఇది చాలా ముఖ్యమైన జోన్, పక్షుల నివాస స్థలంగా మాత్రమే కాకుండా, మొక్కలు ఇంకా ఇతర జంతువులు కూడా ఉన్నాయి. అయితే పవర్ ప్లాంట్‌లో ప్రమాదం సంభవించినపుడు రేడియేషన్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది.
(అందరూ మళ్ళీ వెనక్కి బస్‌లోఎక్కి పవర్ ప్లాంట్ రెండో గేటు వద్దకు చేరుకున్నారు)
ఇప్పుడు, అందరూ, ఒకరి తర్వాత ఒకరు... దయచేసి కిందికి దిగండి... ఇక్కడి నుండి, మరో సెక్యూరిటీ చెక్ ఉంటుంది, అప్పుడు మనం న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌లోకి ప్రవేశిస్తాము.
ఓకె, సర్, (బస్ నుండి అందరూ క్రిందికి దిగారు, ఒకరి తర్వాత ఒకరుగా సెక్యూరిటీ చెక్ జరిగి, న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌లోకి ప్రవేశించారు.
సెక్యూరిటీ చెక్ పాయింట్ ద్వారా


ప్రవేశ గేటు నుండి లోనికి ప్రవేశించినపుడు, అందరికీ చాల చక్కటి అనుభూతి కలిగి.. ఆసక్తితో అన్నివైపులా చూస్తున్నారు.
ఓ.. చాలా పెద్దది మరియు చాల చక్కగా ఉంది
అవును, చాలా బాగుంది








మీరు చూస్తున్న ఆ గుండ్రని భవనం ఒక రియాక్టర్ చాంబర్.  ఇది న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌లో చాల ముఖ్యమైనది, మరియు ఇక్కడి నుండే అసలైన విద్యుత్తు తయారుచేయు విధానం ప్రారంభమవుతుంది.  ముఖ్యంగా, ఇక్కడ 2 గోడలున్నాయి.. 1వ గోడ మరియు 2 వ గోడ, రెండూ కూడా కాంక్రీట్‌తో తయారైనవి, మరియు చాలా దృఢమైనవి.

గ్రామస్తులు:
లోనుండి ఈ గోడలని మనం చూడొచ్చా?





ఎందుకు కాదు? తప్పకుండా.. ఇదెంతో సులువు.  మీరు ప్రత్యేకంగా తయారుచేయబడ్డ దుస్తులని మరియు హాండ్ గ్లోవ్స్‌ని ధరించాల్సి ఉంటుంది.
లోపలికి రండి. .. ఇక్కడి నుండి లోనికి తీసుకొని వెళతాను
అందరూ, ప్రత్యేక రకం దుస్తులని, హాండ్ గ్లోవ్స్‌ని ధరించి, టిఎల్‌డి డొసిమీటర్ అనే పరికరాలు కూడ తీసికొని లోనికి ప్రవేశిస్తారు.
సర్, ఇక్కడ రెండు గోడ పొరలున్నాయి ఎందుకో వివరిస్తారా, సాధారణంగా మన ఇళ్ళల్లో ఒకే గోడ ఉంటుంది కదా!
చాలా మంచి ప్రశ్న, రాజు 2 గోడలు భద్రత కొరకు ఉంచబడ్డాయి.  ఒకవేళ, ప్రమాదం జరిగితే మొదటి, గోడ ముందుగా రేడియేషన్‌ని నిలుపుతుంది.  అయితే, కొంత రేడియేషన్ మొదటి గోడని దాటి వస్తే, రెండో గోడ రేడియేషన్‌ని పూర్తిగా నిరోధిస్తుంది... అలాగే, 2 గోడల మధ్య ఖాళీ స్థలం కూడా రేడియేషన్‌ని అదుపు చేస్తుంది.. 2 గోడలు ఎందుకున్నాయో ఇప్పుడు మీకు బాగా అర్థం అయిందనుకుంటా.
ఈ గోడలు చాలా దృఢమైనవా? అవి విరగవా?



హహహ (నవ్వుతూ).. తాతగారు, ఈ గోడలు ఎంత దృఢమైనవి అంటే ఎగెరే విమానం నేరుగా దీన్నివచ్చి గ్రుద్దుకున్నా, దీనికి పెద్దగా ఏంకాదు. మరో విషయం, మొదటి గోడ 1 మీటరు
ఓ !
వాళ్లంతా రియాక్టర్ బిల్డింగ్‌లో నడుస్తూ కేలంండ్రియా దగ్గరకు చీరుకున్నారు. అక్కడ ఒక చిన్నగాజు కిటికీ ఉంది. అందరూ ఆసక్తితో లోపల ఏముందా అని చూస్తున్నారు.
ఇది ఏమిటి? ఇక్కడ ఎన్నో రంధ్రాలున్నాయి!
అవును! గుండ్రంగా ఉన్నది ఏమిటి?


దీన్ని కేలండ్రియా అంటారు. అణుశక్తి దీనిలోనే పుడుతుందన్నమాట. మన శరీరానికి గుండె ఎలాగే, అణు విద్యుత్ కేంద్రానికి ఈ కేలండ్రియా అలాంటది. దీనిలో యురేనియం అనే ఇంధనాన్ని నింపుతారు. అందులో అణువులు విచ్ఛిన్నమై అధికశక్తి వెలువడుతుంది. ఆ శక్తితో నీరు మరిగి ఆవిరై, ఆ ఆవిరి టర్బైన్ బ్లేడులను త్రిప్పుతుంది. ఆ టర్బైను జనరేటరును త్రిప్పడం వలన విద్యుచ్ఛక్తి వుపుతుంది. అధి ట్రాన్స్‌ఫార్మర్లు, గ్రిడ్ తీగెల
అందరూ ఆయన చెప్పేది శ్రద్ధగా వింటున్నారు.
సర్, నాదో ప్రశ్న: ఎలక్ట్రిసిటీని తయారుచేసే ఈ విధానంలో ఇంధనం అయిపోతే, ఇక్కడికి ఎవరూ ప్రవేశించరాదన్నపుడు ఇంధనాన్ని మళ్లీ నింపడం ఎలా?
ఇది విని నాకెంతో సంతోషంగా ఉంది... మీరు మంచి ఆసక్తికరమైన ప్రశ్న అడిగారు.. నిజానికి, ఈ ఆపరేషన్ ఆధునిక కంప్యూటర్లు, యంత్రాల సాయంతో మనం ఇంధనాన్ని  రీఫిల్ చేయచ్చు... మానవులు ఇందులోకి ప్రవేశించనక్కరలేదు.
ఆ తర్వాత, అందరూ రియాక్టర్ చాంబర్ వైపుకు నడిచారు.. మరియు వారంతా కంటామినేషన్‌ని కనుగొనే మెషీన్ వైపుకు




ఇదేమిటి?
లక్ష్మి ఆంటీ– రియాక్టర్ చాంబర్ నుండి బయటికి వచ్చిన ప్రతీసారి పని పూర్తయ్యాక, ఈ మెషీన్ గుండా వెడతాము... ఇలా చేయడం వల్ల మా దుస్తులు లేదా శరీర భాగాలకు కిరణాలను ప్రస రింప చేసే మలినం అంటుకున్నదేమో తెలుస్తుంది... మన రక్షణకోసం ఇంతకుముందు
ఆ ఆ గుర్తుంది...
ఇప్పుడు, మీరు వీటిని తొలగించవచ్చు మరియు బయటికి డిటెక్టర్ ద్వారా ఒకరి తర్వాత ఒకరు నడవండి... దీని వల్ల ఏదైనా అంటుకుందేమో తెలుస్తుంది.
ఆ తర్వాత, ప్రతీ ఒక్కరూ ప్రత్యేక దుస్తులు మరియు పరికరాలు తిరిగి ఇచ్చేయాలి.
ఇప్పుడు అందరూ డిటెక్టర్ మెషీన్ గుండా వెళ్ళాలి.
గ్రీన్ లైట్‌ని మీరు చూసినపుడు, దాని అర్థం మీరు శుభ్రంగానే ఉన్నారని.
అవును, ఇది సురక్షితమైనది, ఎన్నో ఏళ్ళ నుండి పని చేస్తున్న వారు సురక్షితంగా ఉన్నారు. ఇప్పుడు నా వంతు.
తప్పకుండా, మీరు సరిగ్గా చెప్పారు. రండి, మిమ్మల్ని టర్బైన్ హాల్‌కు తీసుకెడతాను (అందరూ టర్బైన్ హాల్ వైపుకు వెళ్ళారు).


దీన్ని చూడండి ఇది ఒక టర్బైన్ హాల్, ఇక్కడ.
జనరేటర్లు విద్యుత్తుని ఉత్పత్తి చేస్తాయియూ టర్బైన్ ద్వారా
ఓ. ఎంత పెద్దదో, ఇవన్నీ చూస్తుంటే ఎంతో ఆసక్తిగా ఉంది
అందరూ,
ఆశ్చర్యంతో చూస్తున్నారు
ఇక్కడి నుండి కంట్రోల్ రూంకి తీసుకెడతాను
(అందరూ కంట్రోల్ రూంలోకి అడుగుపెడతారు)
(కంట్రోల్ రూం లోపల...
అందరూ పని చేస్తున్నారు)
ఇది న్యూక్లియర్ పవర్ ప్లాంట్
యొక్క కంట్రోల్ రూం ...అన్ని
చర్యలు ఇక్కడే అదుపు
చెయబడతాయి.


ఈ ఆకు, పచ్చ, ఎర్ర, పసుపు ఇండికేటర్ లైట్స్ దేనికోసం ఉన్నాయి
ఇక్కడ వివిధయంత్రాల, మరియు విధానాల వివిధ పనితీరులు, నియంత్రించబడతాయి. ఉదాహరణకి–ఎంత విద్యుత్తుని ఉత్పత్తి చేయాలి, అలాగే సంకట పరిస్థితిలో రియాక్టర్‌ని ఎలా మూసివేయాలి...
దీనివలన పవర్‌ప్లాంట్ ఎప్పుడూ సురక్షితంగా భద్రంగా ఉంటుంది.
ఇక్కడ ఎవరో ఒకరు ఉండి తీరాలా?
కంట్రోల్ రూ. అంటేమన శరీరానికి మెదడులాంటిది. పవర్‌ప్లాంట్‌లో జరిగే క్రియలన్నిటినీ అదుపు చేయబడే చోటు ఇదే.
సరైన శిక్షణ పొందిన వారే ఇక్కడ బాధ్యతలన నిర్వరక్తిస్తుంటారు. ఇంజినీర్లు, ఇతర అధికార్లు ఇక్కడ నిరంతరం పనిచేస్తునే ఉంటారు.
అమిత్ కుమార్ విజిటర్లందరితో కలిసి బయటికి నడిచాడు


ఉత్పత్తి చేసేటపుడు ఏదైనా వృథా అవుతుందా? అప్పుడు ఏమవుతుంది? ఇలాంటి వృథా పదార్థాల వల్ల రేడియేషన్ వస్తుందని విన్నాము
మంచి ప్రశ్నే, ఈ విధానంలో కొంత వ్యర్థ పదార్థాలు తయారవుతాయి. ఇక్కడ మనం వాడే ఇంధనమే తక్కువ. వచ్చే వ్యర్థ పదార్థాల పరిమాణమేతక్కువ. వాడగా మిగిలిన ఇంధనము తదితర వ్యర్థాలని, జాగ్రత్తగా ప్లాంట్ ఆవరణలోనీ లోపైన నీటి మడుగుల్లో ఉంచుతాము. కొన్ని సంవత్సరాలు అలా ఉంచాక వాటిని మరల ఉపయోగించవచ్చును. వీటిని భద్రంగా ఉంచి వాతావరణానికి గాని , జీవ జాలానికి గాని ఏ హానీ ఉండదు. అదే బొగ్గు, నూనె వంటి ఇంధనాలని మండిస్తే


ఇంకా చెప్పాలంటే మనదేశంలో ఈ వ్యర్థ పదార్థాలని పూర్తిగ తొలగించే ఆధునిక విధానాలు చాల ఉన్నాయి. వాటిని ముందు నొక్కి ముద్దలుగా చేసి కాంక్రీటు మాళిగలలో పదిలపరుస్తాము. ఇలా ఎన్ని సంవత్సరాలుంచినా వాటినుంచి కిరణాలురావు. కాబట్టి
అయింది సర్
రండి, మిమ్మల్ని న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌ని వాడేటపుడు నీరు ఎక్కడి నుండి తీసుకుంటామో చూపిస్తాను.
అందరూ నీటిని తీసుకునే సిస్టమ్ వద్దకు వస్తారు.


ఇప్పుడు మీరు చూస్తున్నది ప్లాంట్‌లో వాడే నీరు ఎక్కడి నుండి వస్తుందో, ఆ ప్రదేశం, వాడిన నీరుమళ్లీ ఈ నీటి మడుగు లోనికే చేరుతుంది.
కనుక, ఈ నీరు తిరిగి నదిలోకి, చెరువులోకి లేదా సముద్రం లోకి వెళుతుందా? అది చాల వేడిగా ఉంటుంది కదా!
అది చేపలు మరియు ఇతర నీటి జీవరాశులని చంపేయచ్చు.
నీటిలో రేడియేషన్ కూడా
అదే నీటిని త్రాగేందుకు వాడతాము కూడా


రాజు నీటిదగ్గర నిలబడి అందులో ఈదే చేపలని చూసాడు.
నన్ను క్షమించండి, కానీ దయచేసి ఒకసారి ఒకప్రశ్న అడగాలి. ఒకదాని తర్వాత ఒకటిగా జవాబు ఇస్తాను. న్యూక్లియర్ పవర్ ప్లాంట్ నుండి నీరు సహజంగానే వెచ్చగా ఉంటుంది, కానీ దీన్ని కూలింగ్ టవర్స్ వద్ద చల్లబరిచిన తర్వాతే వాటర్ బోడీలోనికి విడుదల చేస్తారు... కనుక దీని వల్ల చేప లేదా మరేదైనా ఇతర జీవరాశులపై ప్రభావం పడదు.. ఇంకా, ఈ ప్రాంతంలో చేపలు వృద్ధి చెందుతాయి.. అంతేగాక, ఈ నీట్లో ఏ
తప్పకుండా.. మరింత త్రాగే నీటి విషయానికి వస్తే, మనమంతా అదే నీటిని త్రాగుతాము... ఇది సాధారణ నీరు కనుక మరే ఇతర నీటి వలెనే ఉంటుంది. మీ ఇంటిలో నీటి ఫిల్టర్ల ద్వారా నీరు అందుతుంది. కొన్ని సాధారణ ప్రక్రియలతో, ఈ నీరు త్రాగేనీరుగా మారుతుంది. ఆ తర్వాత అది దగ్గరలో గల కోలనీలకు మరియు
అంటే కొంతమంది ఉత్తుత్తి పుకార్లు పుట్టిస్తారన్న మాట
కనుక, దీని అర్థం ముందు త్రాగిన మంచి నీరు .. ఇక్కడిదేనా?
అవును, ఇక్కడిదే మీరు సరిగ్గా చెప్పారు.. హహహహ (నవ్వుతూ)


మరోవిషయం – మనం సముద్రతీరంలో ఇళ్లు ఎలాగ కొంచెం ఎత్తులో కట్టుకుంటామో, ఈ పవర్ ప్లాంట్ కూడ అలాగే ఎత్తులో కట్టబడింది. దీని వలన కెరటాల నుంచి ఏ హానీ ఉండదు. కనుక సునామిల గురించి భయపడ నక్కర లేదు.
మీరు సరిగ్గా చెప్పారు సర్... అంతా మా కళ్ళ ఎదురుగా ఉంది
న్యూక్లియర్ పవర్ ప్లాంట్ పర్యటన ఇప్పుడు పూర్తయింది.. కోలనీకి తీసుకెడతాను చుట్టుపక్కల ప్రాంతాలని చూడండి.. కానీ దానికంటే ముందు.. మీకు బాగా నచ్చే ప్రదేశానికి తీసుకెడతాను.
అందరూ అక్కడి నుండి ముందుకి వెళ్లి కొంత దూరంలో పడవని చూస్తారు, కొంత మంది బెస్తవాళ్ళు చేపలని పడుతున్నారు.
నందు ఎలా ఉన్నావు? ఈ మధ్య చాలా చేపలని పడుతున్నట్టున్నారు , ఆ?
నమస్కారం సార్, అంతామీదయ. మీరు ఈ పడవలిచ్చి మేము పస్తులుండకుండా కాపాడారు. మేం అంతా మీకు ఋణపడి ఉంటాం.








ఒక అందమైన పళ్ల తోట.. అక్కడ ఎన్నో మామిడి, అరటి, జామ, పుచ్చకాయ వంటి







ఇప్పుడు మనమందరం ఈ పళ్ళని రుచి చూద్దాం
(కొన్ని మామిడి పళ్ళని తింటూ) వావ్! ఎంత తియ్యగా ఉన్నాయో, రసం
నాకు అరటిపళ్ళు చాలు
కానీ సర్, న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ఇంత దగ్గరగా ఎలా ఉంది, మనం ఎన్నోపళ్ళని ఇక్కడ చూస్తున్నాము.. మరియు అదీ, రుచికరమైన పళ్ళు! వీ
ఆ, అదే మేము మీకు చెప్పాలనుకున్నది. ఈ పవర్ ప్లాంట్ పరిసరాలన్నీ శుభ్రంగా, పచ్చగా ఉంటాయి. పళ్ల మీద, తోటలమీద ఏమాత్రంచెడ ప్రభావం ఉండదు. నియమిత వ్యవధిలో మేం వీటిని, ప్రయోగశాలలో పరీక్షిస్తూ, వాటి నాణ్యతగురించి ఖచ్చితంగా తెలుసుకొంటూ ఉంటాము.
ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేయడం వలన ఈ పండ్ల నాణ్యతని కూడ పెంచేము. ఈ జామ, అరటి, మామిడి, పుచ్చకాయల తీపి చూసేరుకదా. మీరు పవర్ ప్లాంట్‌లోనే చూసారు కదా ఏ రేడియేషను కానీ,


అవును సర్, మీరు సరిగ్గా చెప్పారు.. ఇప్పుడు మనం చాలా ఖచ్చితంగా మా మొక్కలు , చేపలు, మామిడి చెట్లు మరియు పొలాలు అన్ని సురక్షితంగా ఉన్నట్లు నమ్ముతున్నాము.
అందరూ చుట్టు ప్రక్కుల తిరుగు తారు. పండ్లుతిని, సరదాగా వెడిపి ఎగక్కి వచ్చి పడవ ఎక్కారు.
శేఖర్, ఈరోజు ఒక మర్చిపోలేని జ్ఞాపకంగా మిగిలిపోతుంది... మేమెప్పుడూ మర్చిపోము
రండి! దగ్గరలో ఉన్న గ్రామానికి మరియు కోలనీకి మిమ్మల్ని తీసుకెడతాను
(పడవ తీరానికి చేరుకుంది... అందరూ కాలొనీలోకి నడిచారు.. తమ దారిలో, తనమనుమడిని ఎత్తుకొని నడుస్తున్నా ఒక ముసలాయన్ని చూసారు.
ఎలా ఉన్నారు, సిన్హాగారు, విశేషాలు ఏంటి? మీ మనవడిని ఎక్కడికి తీసుకెడుతున్నారు?
నమస్తే సర్ – ఊరికే తిరిగి రావడానికి. మీ సంగతేమిటి? ఇంత మంది ? మీరంతా ఎక్కడికి వెడుతున్నారు?


ఆ, ఏం లేదు... వీళ్లంతా నా మిత్రులు, జగదిష్‌పూర్ గ్రామస్తులు... నేను వీరిని కోలనీ మరియు గ్రామాన్ని చూపిద్దామని తీసుకువచ్చా... రాజు-ఈయన సిన్హా గారు.. 40 ఏళ్లబాటు న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌లో ఉద్యోగి .. రిటైర్ అయ్యాక, ఇక్కడే సెటిల్ అయ్యారు... ఆయనకి ఓ కొడుకు , ఒక కూతురు ఒక మనవడు ఉన్నారు.. కూతురు విదేశాలలో చదువుకుంటోంది మరియు కొడుకు పెద్ద కంపెనీలో ఎక్జిక్యూటివ్‌గా పని చేస్తున్నాడు.. ఇంకా సిన్హాగారు
అవును, ఆయన రిటైర్ అయారంటే ఎవరూనమ్మరు. అదికూడ 40 ఏళ్ళు న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌లో పనిచేసి
(సిన్హాగారితో మాట్లాడాక, అందరూ ముందుకు కదులుతారు గ్రామాన్ని అన్ని వైపుల నుండి చూస్తారు ఎంతో చక్కగా ఉన్నా రోడ్లు, కాలువలు, టోయిలెట్స్ మరియు ఇతర పబ్లిక్ ప్రదేశాలను చూసి మురిసి పోయారు.


ఆహా, వీధులెంత శుభ్రంగా ఉన్నాయి!
కాలువలెంత చక్కగా ఉన్నాయి!
చూడండి, నీటికోసం, హాండ్ పంపులు
కూడా ఎన్నో చోట్ల ఉన్నాయి
ఇక్కడ నివసించే వారే ఈ
అభివృద్ధిని చేస్తుంటారా?
అవును.., ఈ అభివృద్ధి అంతా
న్యూక్లియర్ పవర్ ప్లాంట్ ఇక్కడ
స్థాపించాక సాధించబడింది.
అవును. అంకుల్..
మీకు నేను చెప్ప లేదా?


ప్రభుత్వ బాలికల పాఠ శాల
दग्गरलోనే వారు ఒక ప్రభుత్వ బాలికల పాఠశాలని చూసారు ఇక్కడ వారికి పుస్తకాలు, నోట్‌బుక్స్ ఇంకా బాగ్స్
ఏమిటీ – ఈ గ్రామంలో ఆడపిల్లల కోసం వేరే ఒక స్కూలు ఉందా? మన ఉళ్లో అబ్బాయిలకే లేదు. ఇక్కడ ఆమ్మాయిలు కూడ స్కూలుకి వెళతారన్నమాట.
(ఇంకా, వారు కుట్టు సెంటరు ఉంది, ఇక్కడ ఎందరో మహిళలు టైలరింగ్ పని నేర్చుకుంటుంటారు)
सिलाई घर
ఓ ఇది టైలరింగ్ స్కూల్. ఈ కుట్టు మిషన్లు ఎక్కడి నుండి వచ్చాయి?
ఇవన్నీ మేము ఇచ్చి వాళ్ళు ఆర్ధికంగా నిలిచేలా చేస్తాము... న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌లో వాడే దుస్తులని తయారుచేస్తారు. ఆదుస్తులను మేము వారి నుండి బజారు ధరకే కొనుగోలు చేస్తాము.
ఓ.. చాలా బావుంది


ఇంకా, వారు ప్రైమరీ మెడికల్ సెంటర్లో రద్దీని చూసారు... ఉన్నట్లుండి ఒక అటెండేంట్ రావడం చూసారు.
డా.ఆభాగారు నమస్కారం! మీరు ఏలా ఉన్నారు ?
హలో! కుమార్‌గారు. నేను బావున్నాను.. మీరు చెప్పండి.
ఈరోజు అంత రద్దీగా ఉందేమిటి? ఏమైన శుభవార్తా?
బెస్తవాడు పాండు భార్య ఫుల్వాకి కవమ పిల్లలు పుట్టారు.. అందరూ వాళ్ళని అభినందించడానికి వచ్చారు..
బావుంది, వారినికి నా అభినందనలు చెప్పండి
వసంతత్తా! సవిత ఆంటి చెప్పింది తప్పని మీకు ఇప్పటి కైనా అర్థమటుంది కదా ! మీరు మీ సొంత కళ్ళతో చూడండి రేడియేషన్ ప్రభావం న్యూక్లియర్ పవర్ ప్లాంట్ వద్ద ఉండదు... లేకుంటే ఫుల్వ ఎప్పటికీ తల్లి
రండి... కోలనీని చూపిస్తాను... కోలనీ కొంచెం దూరంగా ఉంది.. మనం బస్‌లో వెడదాం
అవును, శేఖర్, నువుచెప్పిందే సరైనది. నేను మన ఊరువెళ్లాక ఆవిడకీ


అందరూ సీట్లలో కూర్చున్నారు మరియు బస్ కోలనీ చేరుకుంది... (కోలనీ దృశ్యం) ఇళ్ళు, పబ్లిక్ ప్రదేశాలు, షాపులు, తారు రోడ్లు, లైట్లు,
వావ్... ఎంత అందమైన కోలనీ.. అన్నీ ఎలా ఉండాలో అలాగే ఉన్నాయి మరియు ఎంతో అందంగా తయారై ఉన్నాయి.. .. పరిశుభ్రత అన్ని చోట్ల పాటించబడి ఉంది.
ఈ కోలనీని చూస్తుంటే... నాకిక్కడే ఉండి పోవాలని ఉంది (అందరూ నవ్వుతారు)
ఇప్పుడు మీరంతా న్యూక్లియర్ పవర్ ప్లాంట్ వలన దగ్గరున్నా గ్రామాలు, పరిసరాలు ఎలా లాభం పొందుతాయో! చూసారుకదా! మీరంతా చాల విషయాలు గ్రహించినట్లుంది. ఈ పర్యటన సందేహాలనీ, అపోహలనీ తొలగించి ఉంటుందని నమ్ముతు
అవును సర్, నిజానికి శేఖర్ మాకు ఈ విషయం చెప్పినపుడు, మేము అతన్ని నమ్మలేదు.. కానీఇప్పుడు, స్వయంగా న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌ని చూస్తున్నపుడు మాకే అనుమానాలు లేవు అపోహాల లేవు
అవును, అన్ని అనుమానాలు మరియు అపోహలు మాయమయ్యాయి.
ఇప్పుడు, మా అందరికీ తెలిసింది అభివృద్ధి అంటే ఏమిటో.. మరియు అభివృద్ధి ఎంత అవసరమో..
అవును, ఇప్పటి నుండి, మేము కూడా పాకల్లో ఉండము.. మేము కూడా ఆధునిక ఇళ్ళల్లో నివసిస్తాము (అందరూ నవ్వుతారు)




ఆ తర్వాత ఏంజరిగింది, తర్వాత రాజుఇంకా గ్రామస్తులు న్యూక్లియర్ పవర్ ప్లాంట్ పర్యటన నుండి వెనక్కి వెళ్ళి ఏం చేసారు?

న్యూక్లియర్ పవర్ ప్లాంట్ గురించి అందరికీ ఎం చెప్పాడు?

"న్యూక్లియర్ ఎనర్జీ.. జాతీయ ఎనర్జీ
స్వచ్ఛమైన ఎనర్జీ... శుభ్రమైన భారతదేశం"

**రాజు**
**మేల్కొంటాడు**
జగదీష్‌పూర్ ఎలా
ఆదర్శ గ్రామంగా మారిందో
అన్నది కథ

సశేషం...



एनपीसीआईएल
NPCIL

ప్రజా శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

**న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్**

(భారత ప్రభుత్వ సంస్థ)

ప్రచురించినవారు:

డైరెక్టరేట్ ఆఫ్ కార్పొరేట్ ప్లానింగ్ అండ్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ (సిపి మరియు సిసి)

**6-S-14,** విక్రం సారాభాయ్ భవన్, అణుశక్తి నగర్, ముంబై **-400094**

ఇ-మెయిల్ : cpcc@npcil.co.in | వెబ్ సైట్: www.npcil.nic.in